# ప్రేమ పరిధి

మా. హనుమంతరావు



శ్యామల మనసు మనసులో లేదు. కాని రిక్షా పోతున్నది. పడమటి ఆకాశమంతా పసిడిరంగులో మెరుస్తున్నది.

ఆమె ఏదో కీడు శంకిస్తున్నది.

అంతకంతకు ప్రభాకరుడు పసిడి రంగు దాలుస్తున్నాడు. ఎడతెరిపి లేకుండా ఆమె కుడికన్ను అదురుతోంది.

"హే భగవాన్ నన్నెందుకు సృష్టించావు? ఎవరికోసం....నాకీ జీవితం వద్దు వద్దు...." అంటూ ఆమె మూగగా గొణుక్కుంది. అంతవరకు ఎలక్ట్రిక్ స్తంభంపై కూర్చున్న కాకి గిల గిల తన్నుకుని చనిపోయింది. చర్చిలో గంటలు వినిపిస్తున్నాయి.

గాఢంగా నిట్టూర్చి తన చేతిలోని కాగితాన్ని తిరిగి చదివింది. "మీరు తప్పక రావాలి... నేనింక బ్రతకను....మీకోసం ఎదురుచూసీ-శ్రీమతి సత్యమూర్తి-"

అనేకరకాల ఆలోచనలతో ఆమె మస్తిష్కం వేడెక్కింది. శిరోవేదన అధికము కాగా బలంగా నుదుటిని రుద్దుకుంది, "దిగండి-" రిక్షావాడి పిలుపుతో వులిక్కిపడి దిగింది, గబగబా గేటుదగ్గరకు వచ్చి ఆగింది.

"ఆగండి-నేను తలుపుతీస్తాను."

* * *

"మాయింటి తలుపులు ఎప్పుడు తెరిచే వుంటాయని చెప్పాను కాని మాయింటిలోని వాళ్ళమనసులు మాత్రం వొద్దు....వొద్దు....నేనిలా రాయలేను....కాని నేను రాయాలి....సత్యాన్ని నీ ముందర వుంచడానికి నీ సత్యమూర్తి భయపడుతున్నాడు. అవును నేను భయంలోనే పెరిగాను. నిజంగా నా లాంటి బలహీనులు; ఆత్మవిశ్వాసంలేని పిరికివాళ్ళు ప్రేమించకూడదు. పరతి ప్రేమతో పరాచికాలాడకూడదు. కాని జరిగిపోయింది. విధి విచిత్రమయింది. ఇప్పుడు నీ కళ్ళల్లోని బాధల నీడల్ని చూడలేను. నీ చెక్కిళ్ళపై మెరిసే కన్నీరు తుడవలేను. "నా పిచ్చి శ్యామలా-" అంటూ దగ్గరకు తీసుకోలేను, నేనిప్పుడు అసహాయ స్థితిలో వున్నాను. కనిపెంచినవాళ్ళను ఎదిరించలేని దుస్థితిలో వున్నాను.

"అయ్యగారు మీకోసం ఎవరో వచ్చారు." అని నౌకరుపిలుపు వినబడగానే చదువుతున్న పాతడైరీని డ్రాయర్ సొరుగులో పడేసి హాల్లోకివచ్చాడు సత్యమూర్తి. తలుపుదగ్గర శ్యామల్ని చూడగానే ఒక్కక్షణకాలం నిర్జీవుడైనాడు. కాని అతనికళ్ళు ఆమెవంకే చూస్తున్నాయి. శ్యామల యిదివరకటి శ్యామల కాదు. బాగా మారిపోయింది. మట్టి రంగు చీరె, తెల్లని పాలనురుగులాంటి జాకెట్ ధరించింది. అస్తవ్యస్తంగా అల్లుకున్న జడ, నుదుటిపై ముంగురులు క్రీడిస్తున్నాయి. ఆ విశాల నేత్రాలలో ఏదో తెలీని వెలుగు, జ్వాల, దుఃఖం తడారిపోతున్న ఆమెపెదవులు రెక్కలు విరిగిన పక్షిలా గిలగిల తన్నుకుంటున్నాయి. ఆమె పాదాల్ని పూర్తిగా కప్పేసింది చీరె; జాకెట్కి, చీరెకు మధ్యనున్న తెల్లని శరీరంవొంక చూస్తున్నాడతడు.

ఆమె పయట నిండుగా కప్పుకుంది. సిగ్గుతో చచ్చిపోయాడు మూర్తి. కొన్ని నిమిషాలు నిశ్శబ్దం రాజ్యమేలింది. అంతలో గోడగడియారం ఆరుగంటలు కొట్టింది.

"నన్ను పిలిచారుట" అందామె. ఆమె కంఠంలో విషాదపుజీర ప్రతిధ్వనించింది.

"అవును సంధ్య పిలిచింది." అన్నాడతను తడారిపోతున్న పెదమల్ని తడి చేసుకుంటూ.

"ఎందుకో" కళ్ళెత్తి సత్యమూర్తి వంక చూసింది.

"నాకు తెలీదు" అన్నాడు నిర్లిప్తంగా.

నిర్జీవమైన మందహాసం ఆమె పెదవులపై లాస్యం చేసింది. కుడికాలి

బొటనవ్రేలితో కార్పెట్‌మీద పిచ్చిగీతలు గీస్తున్నాడు సత్యమూర్తి.

"నన్నెందుకు పిలిపించారో మీకు తెలియదా?" అంటూ తన ప్రశ్నను రెట్టించింది.

"చెప్తాను.... అంతా చెప్తాను—" అన్నాడే కాని, ఆ చెప్పే ధైర్యం చెప్పవలసిన విధానం తెలియని అసమర్థుడు అతను!

"మనిద్దరికి పూర్వ పరిచయమున్న సంగతి సంధ్యకి తెలిసింది.

"పరిచయం" అంటూ మూగగా రోదించింది శ్యామల.

"క్షమించు శ్యామలా.... క్షమించు" అతనిమాటలు తడబడుతున్నాయి. అతని హృదయంలో ఏవో కల్లోల వీచికలు వీస్తున్నాయని గమనించింది శ్యామల.

"సంధ్యవిన్నంతా అపస్మారకంగానే పడివుంది. ఈరోజు వుదయమే కొంచెం కోలుకుంది. నీకోసం కబురుపంపింది."

నుదుటిమీద ముంగురులను సుతారంగా సరుదుకుంది శ్యామల. ఆమె పొడవైన వేళ్ళను చూస్తూ తన నుదుటిని కుడిచేత్తో బలంగా రుద్దుకుంటూ చెప్పసాగాడు:

"శ్యామలా.... నాకేదో భయంగా వుంది. నిజం.... నువ్వలా చూడకు. నేను భరించలేను. నువ్వు నాకో వాగ్దానం చేయాలి"

"నన్ను వివాహం చేసుకోమంటావు అంతేనా?"

శలాఘాతంలాంటి ఆ ద్వంద్వార్థ పద ప్రయోగంలో అప్రతిభుడైనాడు సత్యమూర్తి. గాఢంగా నిట్టూర్చి అన్నాడు.

"కా.... అవును .... అవును.... నీకు వివాహం జరిగిపోవాలి.... లేకపోతే...." ముఖానికిపట్టిన చెమటను తుడుచుకున్నాడు.

"సత్యం .... యింకా నా దగ్గర దాగుడుమూత లెందుకు? నిర్భయంగా చెప్పు.... నువ్వు చెప్పే ఏవిషయాన్నైనా వినగల ధైర్యం నాకుంది. అదే నాకు జీవితంలో మిగిలింది."

"నీకు వెంటనే వివాహం జరిగిపోవాలి.... లేకపోతే.... ఒకవేళ సంధ్యారాణి మనిద్దరిని వివాహం చేసుకోమని.. లేదా...." వాక్యాన్ని అసంపూర్తిగా వదిలేశాడు....

శ్యామల కళ్ళల్లో నీళ్ళున్నాయి. అవి కన్నీరు కాదు! కళ్ళు మూసుకుంది. గులాబిరంగు చెక్కిళ్ళపై మెరుస్తున్నాయి రక్తపు బొట్లలాగా! కన్నీరు తుడుచుకుంది. కాని మనసులోని బాధను ఎలా చెరిపివేయగలదు. ఆ అబల మూగవేదనను అర్థంచేసుకోలేని అసమర్థుడి ధోరణి మారలేదు.

"నేను మా బాబు సాక్షిగా చెబుతున్నాను.... నేను సంధ్యారాణిని ప్రేమించాను. ప్రేమిస్తున్నాను.... ప్రేమిస్తాను. ఒకవేళ సంధ్య నాకు దక్కకపోతే నే నింకెవర్ని పెండ్లిచేసుకోను. చేసుకోను.... నామీద ఆశలు...." అతని పెదవులు వొణుకుతున్నాయి.

సత్యం.... యిదా నువ్వు చెప్పదలచుకుంది. సంధ్య నన్నెంత ప్రోత్సహించినా, ప్రతిమాలినా; నీతో నా వివాహనికి అంగీకరించను. సరేనా...." అంది శ్యామల. చిన్నాభిన్నమైపోతున్న హృదయాన్ని చిక్కబట్టుకుని. కాని ఆమె అంతర్యంలో ఆవేదన అధికమయింది. దూరంగా ఎవరో పువ్వునికోసి గాలిలో విసిరివేసి వినోదిస్తున్నారు.

మళ్ళీ యిద్దరిమధ్య నిశ్శబ్దం రాజ్యమేలింది!

"బాబుగారు.... అమ్మగారు రమ్మంటున్నారు" అని నౌకరు పిలుపుతోయిద్దరు బాహ్యలోకానికి వచ్చారు.

"చూడు శ్యామలా.... నువ్వేమి అనుకోనంటే మరియొక అభ్యర్థన" ఆమె మౌనంగా తలవంచి విరక్తియై వినసాగింది.


"సంధ్య చాలా నీరసంగా వుంది. ఆమెకి ఆవేశం కలిగించే సంభాషణకి ఆస్కారం కలిగించకు. సంధ్య నాకు కావాలి"

సత్యమూర్తి చివరిమాటను వినగానే ఆపుకోలేని దుఃఖాన్ని మునిపంటితో ఆపి "నేను మాట్లాడను.... మాట్లాడను" అందామె!

* * *

రోగశయ్యపై సంధ్యారాణి యిబ్బందిగా కదిలింది. ఆమె అంతులేని శిరోవేదన అనుభవిస్తున్నది. ప్రతి క్షణ క్షణానికి గుమ్మంవంక చూస్తున్నది. మనసులో బాధపడుతూ మూగగా రోదిస్తున్నది. "శ్యామల రాగానే అంతా చెప్పేస్తాను.... నా గుండెల్లో గూడుకట్టుకున్న బాధనంతా చెప్పేస్తాను. హాయిగా వూపిరి పీలుస్తాను. వారు నాకుఅన్యాయం చేయనంటున్నారు. కాని పాతికసంవత్సరాలు నిండని వయసు. నాలుగు లక్షల రూపాయల ఆస్తికి వారసుడు. చేతిలో ఎం. ఏ. డిగ్రీ.... అవివాహిత అయిన ప్రేయసి శ్యామలవుంటే, నా తదనంతరం వూరుకుంటారా? నా బాబుకి అన్యాయం జరుగుతుందేమో! నన్ను మర్చిపోతారేమో.... అలా జరగకూడదు. వారి హృదయంలో నాకుతప్ప అన్యులకు స్థానం లభించకూడదు. వారిప్రేమ సదా నాకు లభించాలి. శ్యామలకి అంతా చెప్పేస్తాను...."

గుమ్మందగ్గర అలికిడయింది. ఆమె ఆలోచనలకి అంతరాయం కలిగింది.



సత్యమూర్తి గదిలోకొచ్చాడు. తెల్లని పైజమా.. అంతకన్నా తెల్లనైన లాల్చీ ధరించాడు. అతని విశాలమైన నుదుటిపై దువ్వెనకు లొంగని కురులు నాట్యం చేస్తున్నాయి. ఆజానుబాహుడు, పెద్ద పెద్ద కళ్ళు. మొనతేలిన ముక్కు ఏదో సాధించాలనే పట్టుదలను సూచించే నల్లటి మొరటు పెదిమలు, సంధ్యారాణి చూపులు ఆగిపోయినాయి. ఆమె మదిలో ఏదో మధురస్మృతి మెదిలింది. ఆమె చెంపలు కెంపులయినాయి. అంతలో ఆమెచూపులు శ్యామలపై పడాయి. శ్యామల రెండు చేతులు జోడించి నమస్కరించింది. ప్రాచీన శిల్పాలలోని అందం ఆమెది. అందుకే సంధ్యారాణి దృష్టి మళ్ళించలేకపోయింది. అంతే ఆమెకళ్ళు మండిపోయినాయి, అప్రయత్నంగా ఆమె చేయి తగిలి స్టూల్‌మీది గాజుగ్లాసు క్రిందపడి పగిలిపోయింది. సత్యమూర్తి ఆమె కళ్ళలోకి చూశాడు. ఆమె మొహంపై రంగులు మారాయి.

"ఏమండి బాబుకు పాలడబ్బా దొరికిందా?"

"ఇప్పుడే వెంకన్న వెళ్ళి వచ్చాడు. దొరకలేదు."

అతనిమాట పూర్తికాలేదు. చురుకుగా ఆమె అందుకుంది.

"ఇటువంటి విషయాలలో పనివాళ్ళను నమ్మకూడదు. వాళ్ళకి బద్ధకం ఎక్కువ. ఏ బీడీ బంకులోనో రెండు బీడీలు తగలేసి, ఫేబిఫుడ్ దొరకలేదంటూ తిరిగివస్తారు... మీరు వెళ్ళండి ప్లీజ్—"

"వెళ్తాను .. వెళ్తాను"

"వెళ్తాను.... వెళ్తాను అంటేకాదు. వెళ్ళండి. త్వరగా పట్టుకురండి" సత్యమూర్తి మౌనంగా వెళ్ళిపోయాడు.

శ్యామల సంధ్యారాణివంక చూస్తున్నది. ఆమె మొహంపై మారే రంగుల్ని గమనిస్తున్నది. సంధ్యారాణి నల్లటిదుప్పటి గొంతువరకు కప్పుకుంది. ఆమెది కోల మొహం. జుత్తు చెదిరిపోయి చెంపల్ని కప్పివేసింది. ఆమెపొడవైన మెడ శంకంలా అందంగా వుంది. మెడపై వుబికిన ఆకుపచ్చని నరం చర్మంపై పొరలోనే రక్తం ప్రవహిస్తోందా—అనేభావం కలిగించే ఆ శరీరవర్ణం ఆమె అందాన్ని ద్విగుణీకృతం చేస్తోంది! ఆమె కళ్ళల్లో కాంతిలేదు! కాని ఏదో తపన! బాధ!

"కూర్చోండి" అని సంధ్యారాణి అనగానే వులిక్కిపడి కూర్చుంది శ్యామల కుర్చీలో.

"నేనెవరినో మీకు తెలియకపోయినా, మీరునాకు బాగా తెలుసు— మీరీవూళ్ళోనే వుంటున్నారని యాదృచ్ఛికంగా తెలిసింది" సంధ్య ఆగింది. శ్యామల పయిటచెంగును వేళ్ళకు చుట్టుకుంటున్నది.

"డైరీలవల్ల యదార్థ విషయాలు తెలుస్తూవుంటాయి. ఉదాహరణకు మావారు.... మీరీవూరికి వుద్యోగనిమిత్తం వచ్చిన తేది.... మీ ఎడ్రస్.... అంతా రాసుకున్నారు."

ఆమె మాట్లాడే మాటలలో సహజత్వం లేదు, మాటల్ని ఎక్కడకక్కడ త్రుంచివేస్తున్నది.

"నే నెక్కువకాలం బ్రతకను" గాఢంగా నిట్టూర్చింది సంధ్య!

"అలా అనకండి.... మీరు బ్రతుకుతారు.... మీకు ఆరోగ్యం తిరిగి చేకూరు


For

gaykay **Portable Typewriters**

HIVKO **Double Drum Duplicators**

Contact :

**The Lotus Typewriter & General Agencies**

*Prakasam Road, Governorpet* **VIJAYAWADA-2**

(Phone : 4065)

తుంది."

"ఏం....అంత గ్యారంటీగా చెబు తున్నారు. మీరు డాక్టర్లుకారే; నా ముఖ భంగిమలనుబట్టి చెబుతున్నారా? అయితే మీరు యాక్టర్లా" మౌనంగావిని వూరు కుంది శ్యామల.

"ఈ మానవజీవితమే ఒక నాటక రంగం.....అందులో మనమంతా పాత్ర ధారులం....విధిచేతిలో కీలుబొమ్మలం. అవునా? నేను వెళ్ళిపోతాను. తరువాత మీరిద్దరూ పెళ్ళిచేసుకుంటారు."

శ్యామల మొహం తెల్లబడింది. లజ్జయై క్షణకాలం విరుత్తురాలై శిల్పంలా కూచుంది. తరువాత రుద్ధకంఠంతో అంది: "లేదు, లేదు అలా జరగదు"

"ఏం, ఎందుకని....మీకు మావార్ని ప్రేమించడంలేదా ?" అంటూ ఆశ క్తితో ప్రశ్నించింది సంధ్య.

"అది గతం....జరిగిపోయింది. యిప్పుడు నే నెవర్నీ ప్రేమించడం లేదు"– విశ్చల నిర్మల తటాకంలా ఆమె కళ్ళల్లో కన్నీరు మెరుస్తున్నాయి !

"కాని మా వారు మిమ్మల్ని ప్రేమి స్తున్నారు....వాంఛిస్తున్నారు."

శ్యామలదగ్గర జవాబులేదు–పిల్లవాడి ఏడ్పు వినబడుతోంది !

"శ్యామలాదేవిగారు .... ఇటు చూడండి మీకు యిప్పుడు వినబడు తున్న ఏడ్పు నాదికాదు. మా బాబుది వాడికో 'ఆయ'నిపెట్టాం. కాని వాళ్ళు డబ్బుకు పనిచేసేవాళ్ళు। పిల్లవాడికి పాలు లేవన్న సంగతి అందరికి తెలుసు; కాని ఆ విషయంలో ఎవరు శ్రధవహించడం లేదు–" ఆమె ఆయా సం ఆగింది. తిరిగి చెప్పసాగింది.

"ఇది యిప్పటి పరిస్థితి. నేను చని పోయిన తరువాత మావార్ని వివాహం చేసుకోమని సన్నిహితులు, స్నేహి తులు ప్రోత్సహిస్తారు. నీకేం వయసు పండిపోయిందా ? పసిగుడ్డును పెంచ గలవా ? అంటూ పెండ్లి చేసుకోమని బలవంత పెడతారు ? అవునా ?–"

కొద్దిక్షణాలు వూరుకొని తిరిగి అంది.

"అవును మీరేమి సమాధానం చెప్ప గలరు. అప్పుడు మీ రిద్దరికి వివాహం జరుగుతుంది. ప్రేమికులు కలుసు కుంటారు. నన్ను, బాబుని మా వారు మరచిపోతారు–" ఆమె ధోరణికి అడ్డు వస్తూ అంది శ్యామల.

"నేను మీవార్ని వివాహం చేసు కోను....మీ ప్రేమ సదా వారి హృద యంలో వుండడానికి దోహదం కలి పిస్తాను....మీరు నామాట నమ్మాలి."

"అయితే మీరు జీవితాంతం అవి వాహితగానే వుంటారా ?"

"ఊఁ" అంది శ్యామల కళ్ళు మూసుకుని.

"అయితే ఎవరికోస మీ నిరీక్షణ–" వ్యంగ్యంగా ప్రశ్నించింది.

"సంధ్యారాణీగారు.... నన్నెందుకిలా చిత్రవధ చేస్తారు–"

"లేదు, లేదు ఆ వ్యధను బాధను నేను పొందుతున్నాను శ్యామలాదేవీ.... చిన్నప్పుడే మా అమ్మపోయింది. మా నాన్న నన్ను గారాబంగా పెంచారు. నాకు పెండ్లి అయిన సంవత్సరంలోనే మానాన్న వెళ్ళిపోయారు. నాకు దగ్గర దాయాదులు లేరు; తోబుట్టువులు లేరు. నేను వార్ని ప్రేమించాను. ఆరాధిం చాను. కష్టసుఖాన్ని ఆయన నీడలోనే అనుభవించాలని కోరుకున్నాను. కాని అదృష్టహీనను వెళ్ళిపోతున్నాను." ఆమె ఉద్వేగంతో ఆగింది.

"నాకోరుచ్చి కోరిక వుంది. అది స్వార్థం కావచ్చును. కాని మీకు చెబు తున్నాను. నేను చనిపోయిన తరువాత కూడా వారి హృదయంలో ఇంకెవరికి స్థానం వుండకూడదు. వారి ప్రేమాను రాగాలు నా బాబుపొందాలి; ఇదెలా సాధ్యం అవుతుంది అంటారేమో–మీరు వివాహం చేసుకుంటే –"

"ఎవరిని"–అవిసిపోయిన గుండెల్ని అదుముకుంటూ ప్రశ్నించింది.

"మీ యిష్టంవచ్చిన వార్ని–అప్పుడు మా వారికి తిరిగి వివాహం చేసుకునే ప్రశ్న ఉదయించదు–"



"మీకు కోపం రాకపోతే ఒకప్రశ్న అడుగుతాను .... వారు నన్నుకాకుండా వేరొకరినీ వివాహం చేసుకొనే అవకాశం వుందికదా?"

"మీరు వివాహితులైతే – వారింక వివాహంపట్ల సుముఖత చూపరు. ఈ విషయంపై దయవుంచి తరిచి తరిచి అడగవద్దు-ప్లీజ్ నేను చనిపోయేలోగా మీ వివాహం చూడగలిగితే సంతోషిస్తాను–"

సజల నయనాలతో ఒక్క క్షణం ఆలోచించి అంది శ్యామల. "మీ ఇష్టం వచ్చిన వరుడ్ని నిర్ణయించండి. పెండ్లికి నేను సిద్ధమే! నావల్ల ముగ్గురి జీవితాలు బాధపడటం సహించలేను"

"అదృష్టవంతులు, కేశవరావు మిమ్మల్ని ప్రేమించాడు. మీతో వివాహానికి అతను ఎటువంటి అభ్యంతరం పెట్టడు"

"ఎవరు, లక్షాధికారి –" అంటూ విస్తుపోయింది శ్యామల.

"అవును అతను మా బంధువు, మీరింక నిశ్చింతగా వుండండి. కేశవరావుకి కబురు పంపుతాను. మీరిక వెళ్ళవచ్చు–" అంది సంధ్యారాణి; రెండు చేతులు జోడించింది శ్యామల. "దయచేసి రేపు యిక్కడికి రండి–" అంది తిరిగి సంధ్య!

"ఆడపిల్ల అచ్చు తండ్రిపోలిక –" అంటూ వెళ్ళిపోయింది మంత్రసాని.

"ఏ తండ్రిపోలిక–" అంటూ పళ్ళు కనిపించేలా వెకిలినవ్వు నవ్వాడు రాఘవయ్య. ఆ నవ్వువిన్న రాజమ్మ ఉలిక్కిపడింది. పక్కలోని వెచ్చని పసిగుడ్డు వెక్కివెక్కి ఏడ్చింది, కాని రాఘవయ్య నవ్వుతునేవున్నాడు. వంతపాట పాడింది ఆయన యిల్లాలు. బృందగానం చేశారు వారి పదిమంది పిల్లలు! కాని రాజమ్మ సిగ్గుపడలేదు. భయపడలేదు, కన్నీరుమాత్రం కార్చింది. శ్యామల చిన్నారి చేతులు ఆ కన్నీరు తుడిచాయి.

రాఘవయ్య బహుకాకులుడు. అతని అన్న అమాయకుడు. పెంపుడికిపోయి పెద్దఆస్తికి వారసుడైనాడు. తన తదనంతరం ఆ ఆస్తికివారసులు లేరనేచింతలో అనారోగ్యవంతుడై నాలుగుపదులు నిండని వయసులోనే మంచమెక్కాడు తన పిల్లల్ని పెంచుకోమని రాఘవయ్య పోరుపెట్టాడు. రాజమ్మ అంగీకరించలేదు. ఆయన అనారోగ్యంతో కన్నుమూశాడు. అప్పటికే రాజమ్మ గర్భిణి. కాని లోకానికి ఈ విషయంలేదు. ఈ సంఘానికితెలిసినవి రాఘవయ్య లౌక్యపు మాటలే!

"ఆమెది అక్రమసంతానం. చూస్తూ వదినగార్ని తరిమివేయలేం కదా...." అంటూ అరవై ఎకరాల మాగాణి తన స్వాధీనంలోకి తెచ్చుకున్నాడు. అయిదు సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడి కన్నుమూసింది రాజమ్మ. తెలిసి తెలియని వయస్సులో శ్యామల ఏడ్చేది "అమ్మా.... నేను నీ దగ్గరకే వస్తానే" అంటూ, "వెళ్దువుగానిలే" అంటూ నాలుగుదెబ్బలు అంటించేవాడు రాఘవయ్య. బడిలోవేశాడు శ్యామల్ని రాఘవయ్య. అక్కడ పంతులు కూడా కొట్టేవాడు శ్యామల కన్నీళ్ళు తుడిచేవాడు సత్యమూర్తి. నవ్వించేవాడు "నువ్వు నవ్వుతోంటే చాలా బాగుంటావు." అనేవాడు సత్యమూర్తి. 'నిజం' అంటూ పకపకానవ్వేది పది సంవత్సరాల శ్యామల. అప్పటినుండి నవ్వుతునే వుండేది. గలగలపారే సెలయేరులా – సత్యమూర్తి ప్రేమలో సర్వం మరిచిపోయేది. అడవిలో అనాసక్తంగా పెరిగిన పిచ్చిపువ్వు నింగినేల-కలుసుకున్న చోటుకేసి ఆశక్తితో చూసింది! సత్యమూర్తి బి.ఏ. ఫైనలియర్ చదువుతున్నాడు. శ్యామల ఎస్. ఎస్. ఎల్ సి. చదువుతున్నది.

సంక్రాంతి శెలవులకి యింటికివచ్చిన సత్యమూర్తి శ్యామల్ని రహస్యంగా మామిడితోటలో కలుసుకున్నాడు.

## సంక్రాంతి చెలీ!

వసంచు ముత్యములు పొదిగిన
మేలి ముసుగుజారె చెలీ
నీ సోయగమును జగత్తు
దోచుకొనునె వెంగలీ!

పైరుగాలి రెపరెపలకు
పైటచెరగు జారె చెలీ
ధనధాన్యపు రాసులగని
కనుచెదరునె నెచ్చెలీ!

మత్తు మత్తు చూపులతో
అతిగా చూడకు కోమలి
ముద్దబంతులవిగో తమ
మోమువంచుకొనె సిగ్గిలి

చూపులలో వలపువెన్నె
లలు చిలికించకు జాబిలి
పట్టపగలె నలువైపుల
వ్యాపించును అమ్మో! చలి

నీ నడకల హొయలు చూచి
గొబ్బెమ్మలు ఓ మరాళి
గుమ్మడి పూవుల దాగెను
గిలిగింతల మునిగితేలి!

మా ఆశలు చివురించగ
రావే సంక్రాంతి చెలీ!
మా బ్రతుకుల పండించెడి
నవజీవన రాగఝురీ!!

—కె. వి. సత్యనారాయణాచార్యులు

ఆరోజు శ్యామల ఉత్సాహంగాలేదు.

"ఏం శ్యామలా అలావున్నావ్ ?"

"ఏం చెప్పమంటావ్? మా ఆస్తి అంతా అయిపోయిందిట. వచ్చే సంవత్సరం నన్ను కాలేజీలో చేర్చనన్నాడు బాబయ్య –" వచ్చే చైత్రమాసంలో దాటిపోయే దానయ్యకిచ్చి పెండ్లి చేస్తానన్నాడు– అంది బుంగమూతిపెట్టి.

"అయితే చైత్రమాసంలో మీ ఇంటి ముందు రోడ్డుమీద తిరగమంటావ్ ? అంతేనా ?"

"నిజం....సత్యం .... కొంచం సీరియస్‌గా ఆలోచించు–"


"పిచ్చిపిల్ల....ఏమిటి ఆలోచనలు"

"నీకు తెలీదు సత్యం ఊళ్ళో మన గురించి చాలా పుకార్లువున్నాయి. చాలా అసత్యంగా మాట్లాడుతున్నారు–"

"అవును మా నాన్నకూడా నిన్న మందలించాడు....కాని నిన్ను చూడకుండా నేను వుండలేను. నిన్ను చూడాలి–"

"అబ్బా దూరంగావుండు....ఇప్పుడు మా బాబయ్య తన మాట నెగ్గించుకుంటే–"

"కుంటే–ఏం చేస్తాం....ఈ విషయం గురించి ఎక్కువగా ఆలోచించకు .... నేను మా యింట్లోవాళ్ళని ఒప్పించి–"




"వాళ్ళు అంగీకరించకపోతే – పారిపోదామా–"

"ఏయ్ పిల్లా ఇది కథకాదు .... సినిమా కాదు....జీవితం .... మా నాన్న వాళ్ళని ఒప్పిస్తాను–ఏది.... ఒకసారి–"

అసలు విషయం విస్మరించారు యిద్దరు: ఆ వయసు అటువంటిది.

పరీక్ష లయిపోయినాయి. కాని సత్యమూర్తి పట్నంనుండి రాలేదు. శ్యామల అతనికోసం నిరీక్షిస్తున్నది. రాఘవయ్య పెద్దకూతురికి వివాహంచేశాడు. పెండ్లి జరిగిన పదహారో రోజున–

సత్యమూర్తిని గురించి ఆలోచిస్తూ అతని చిలిపిచేష్టలు మధురస్మృతులలో మత్తుగా నిద్రపోయింది వెన్నెలవాన పడకుండా మల్లెపందిరినీడలో శ్యామల; ఎవరిదోచేయి ఆమెచెంపల్ని....చేతుల్ని ఆ తరువాత–ఉలిక్కిపడి లేచి గట్టిగా అరిచింది శ్యామల !

"దొంగ....దొంగ...."

దొంగ పందిరి నీడలోనేవున్నాడు. కాని దొంగలాలేడు దొరలావున్నాడు. పెండ్లికొడుకు బాబులావున్నాడు.

శ్యామల గబగబా గదిలోకివెళ్ళి తలుపులు వేసుకుంది. బయట గోల వినబడుతూనేవుంది. ఆ పెద్దమనిషి ఏదో చెబుతున్నాడు. కట్టుకథలు అల్లుతున్నాడు. "క్షమించండి దాని తల్లికూడా పాడుబుద్ధులు–" అంటోంది పిన్నిగారు తన మామూలు ధోరణిలో ! ఒక స్త్రీని వేరొక స్త్రీ ఎంత సులభంగా ద్వేషించగలదో అర్థమయింది శ్యామలకి.

"మావూళ్ళో వాడేనండి సత్యమూర్తి అని. చాల మంచికుర్రవాడు. బాగా డబ్బు వున్నవాళ్ళు. వాడ్ని వలలో వేసుకుంది. కాని ఆ అబ్బాయి తల్లిదండ్రులు గడుసుపిండాలు. అసలు విషయం పసిగట్టి అబ్బిగాడ్ని ఊరి పొలిమేరలు తొక్కనీయకుండా పట్నంలోనే పసిడిబొమ్మకిచ్చి పెండ్లిచేశారు. అంటూ చెబుతున్నాడు రాఘవయ్య.

"అందుకేనా సత్యమూర్తిగారి

## మేయర్ ఎన్నిక

ఒక జోళ్ళకంపెనీ ఎలెక్షన్ సమయంలో "ఆరోగ్యానికి అందానికి సౌకుమార్యానికి మీ ఓటు 'బ్రూస్ కే'" అని కొన్ని వేలకరపత్రాలు పంచిపెట్టింది. బ్రూస్ అనేది బూట్ పాలిష్ పేరు ఒక డబ్బి బొమ్మకూడా వేసింది. ఎన్నికల్లో వోట్లు లెక్కించేసరికి బ్రూస్‌కు 8,62 వోట్లు మెజారిటీ కనిపించింది.

కుటుంబం మొత్తం తరలిపోయింది – అంటూ వ్యాఖ్యానిస్తుదో ప్రబుద్ధుడు;

"మా ఖర్మ నాయినా. ఈపీడ ఎలా విరగడ అవుతుందో పాలుపోకుండా వుంది–" అంటూ శాపనార్థాలు పెట్టసాగింది పిన్నిగారు.

విరక్తయే వినసాగింది శ్యామల. వినలేక, వారికి దూరంగా పరిగెత్తింది.

* * *

శ్యామల బలహీనంగా కళ్ళువిప్పింది. స్మితనయనాలలో ధవళ వస్త్రాలతో, ప్రేమతో జుత్తునిమురుతున్న నన్‌ని చూడగానే ఆశ్చర్యపడింది. "నేను చనిపోలేదు. రైలురాలేదు నేనెక్కడనున్నాను " అంటూ బలహీనంగా ప్రశ్నించింది శ్యామల.

"భయపడకమ్మా. నువ్వుచేరవలసిన చోటుకే చేరావు. ప్రభువు కరుణించాడు– అంటూ మృదువుగా కన్నీరు తుడిచింది. చర్చిలో గంటలు మ్రోగుతున్నాయి. అంతే ఆ చల్లని తల్లినీడలో బి. ఏ. బి. యిడి చదివి మేష్టరుగా మిగిలిపోయింది శ్యామల. మెకు వివాహం

పట్ల సుముఖతలేదు; అనాలోచితంగా జీవితాన్ని గడిపివేస్తున్నది. యాదృచ్ఛికంగా సత్యమూర్తి వుంటున్నవూరికి ట్రాన్స్‌ఫర్ లభించింది. కాని ఆవిషయం ఆమెకి తెలియదు. సత్యమూర్తికి తెలుసు; సంధ్యారాణిని వివాహం చేసుకున్నా శ్యామల్ని అన్యాయం చేశాననే భీతిసదా అతడ్ని పీడించేది. ఆమె గురించి ఎప్పటికప్పుడు ఆచూకితీస్తూనే వుండేవాడు. తెలుసుకున్న విషయాలు డైరీలో గుప్తపరిచేవాడు. అతనిలా రాసుకున్నాడు.

"నా ప్రేమ వేరొకరికి లభ్యం కాకూడదని, సదా తనపట్ల ప్రేమ నాలో నిలిచి వుండాలని చావుబ్రతుకులమధ్య నున్న సంధ్యారాణి ఆశిస్తున్నది. నన్ను ప్రేమించిన శ్యామల; వేరొకరిని వివాహం చేసుకోలేక తన జీవితాన్నే బలిపెట్టింది! ఈ అసమర్థుడి అసహాయ వైఖరికి!

* * *

శ్యామల నిర్జీవంగా నిల్చుంది.

"నిన్న నీదగ్గరకు వద్దామనుకున్నాను కాని సంధ్య నాచేత వాగ్దానం చేయించుకుంది. నేను నిన్ను కలుసుకోకూడదట!_ మాట్లాడ కూడదట_" సత్యమూర్తి చెబుతూనే వున్నాడు. శ్యామల లోపలి గదిలోకివెళ్ళింది. సత్యమూర్తి ఆమెను వెంబడించాడు. కాని గదితలుపులు మూసుకున్నాయి. అతనికి కోపం వచ్చింది. బాధ కలిగింది కాని ఏంచేయలేక పరాజితుడిలా వెనక్కి తిరిగాడు. కొద్ది నిమిషాలకి తలుపులు తెరచుకున్నాయి; శ్యామల వెళ్ళిపోయింది. ఆమె అతనివొంక చూడలేదు, కాని అతను ఆమెవంకే చూస్తున్నాడు.


* * *

చూస్తున్నకొద్ది అతనికే ఆశ్చర్యం వేసింది, సంధ్యారాణి ఆరోగ్యం కోలుకుంటున్నది. ఆమె ముఖంలో పూర్వపు కళాకాంతులు తిరిగి తొంగి చూస్తున్నాయి. ఆమె కళకి, మందులు, బలమైన ఆహారం తీసుకుంటున్నది. అతని మనసు ఏదో కీడు శంకిస్తున్నది. కాని శ్యామల ప్రస్తావన ఎప్పుడు తన సంభాషణలో తేలేదు. నవ్వుతూ కబుర్లు చెప్పేవాడు, కాని లోపల ఏదో తెలీని భయం! బాధ! పదిరోజుల వ్యవధిలో సంధ్యారాణి పూర్తిగా ఆరోగ్యం కోలుకుంది.

* * *

క్షమించండి. ఈ వివాహవిషయంలో మా బాబయ్యగారి అనుమతి తీసుకొని


With the best Compliments from :



**SARADA AUTOMOBILES**

***Specialists in M. F. Tractors***
***Tractor & Automobile Service Station***

**Eluru Road GUDIVADA**

**శారదా ఆటోమొబైల్స్**

యం. ఎఫ్. ట్రాక్టర్ల నిపుణులు

మావద్ద అన్నిరకముల మాసీఫెర్గూసన్ జెనియన్ స్పేరుపార్టులు అమ్మబడును

ఏలూరు రోడ్డు, : : గుడివాడ

వాస్తానని చెప్పి వెళ్ళాను. ఇంకా రాలేదని ఆలోచిస్తున్నారా? లేనిక రాలేను. అందుకే ఈ ఉత్తరం!

మీ కజిన్ బ్రదర్ శ్రీ కేశవరావ్ గారు స్నేహదోషం వల్ల దుర్వ్యసనాలకు లోనైనారని చెప్పారు. వారి హృదయం వెన్నవంటిదని చెప్పారు. ఫోటో చూపించారు. ఫోటో చూడగానే ఆ ప్రబుద్ధుణ్ణి పోల్చుకున్నాను. నన్ను పతితగాచేయ ప్రయత్నించిన ఆ పెద్ద మనిషిని పతిగా స్వీకరించమంటారా? ఏ స్త్రీ కూడా తన మానాన్ని మంటగల్ప యత్నించిన మానిషితో వివాహానికి అంగీకరించదు. మీతమ్ముడు ఒకసారి నాకు దొంగగా దొరికిపోయాడు. కాని ఏం లాభం! పెద్దమనిషి! మర్యాదస్తుడుగా మీకు మిగిలిపోయాడు.

ఒక పతిత జీవితాన్ని ఉద్ధరించడానికి వివాహానికి సంకల్పించిన యువకునికి యివ్వలేని సహాయాన్ని, ఒక దుర్బల దుర్వ్యసనపరుడి జీవితాన్ని బాగుచేయడం కోసం 'వివాహం!' అనే పరదా క్రింద ఒక యువతి జీవితాన్ని ఆహుతి చేయడానికి కావలసిన సహకారం సహాయం యిస్తుందీ సంఘం! ఏం చేస్తాం!

ఏ విషయం తెలియని పరిస్థితిలో సత్యమూర్తిగురించి తెలుసుకోలేదు. తెలిసీతెలియని వయసులో ప్రేమలోని మధురాను భావాలుగురించే ఆలోచించాను. అన్నీ తెలిసిన వయసులో అందరికి దూరంగా మిగిలిపోయాను. మనసులో మధురస్మృతులు మిగుల్చుకున్నాను. ఈ జీవితానికి యివి చాలనుకున్నాను. కాని భగవాన్ లీలలు అనంతం! మళ్ళీ నాకో పరీక్షపెట్టాడు. నా పెండ్లితో మీ ముగ్గురి జీవితాలు ముడిపెట్టాడు. నేనే లేకపోతే అసలు సమస్యలు వుండవుకదా. అందుకనే వెళ్ళిపోతున్నాను" మీ కెవరికి అందనితీరాలికి: ఇక వుంటాను–"

ఉత్తరం చదివి బిగ్గరగా కేకవేశాడు సత్యమూర్తి.

"ఏం. ఎందుకు పిలిచారు–" అంటూ సత్యమూర్తి గదిలోకివచ్చి అతనిచేతిలో ఉత్తరం చూసి విస్తుపోయింది సంధ్య.

ఈ ఉత్తరం ఎప్పుడు వచ్చింది?" సత్యమూర్తి కళ్ళు మంచు కురుపిస్తున్నాయి!

"నిన్ననే ఈ ఉత్తరం వచ్చింది. చాలా జాగ్రత్తగా దాచిపెట్టాలని ప్రయత్నించాను. కాని మీకంటపడింది!" మామూలుగా సమాధానం చెప్పింది సంధ్య!

నీకు శ్యామలపై ఎందుకంత ద్వేషం!"

"మీకు శ్యామలపై ఎందుకంత ప్రేమ–" ఆమె వాణికిపోతున్నది.

"నేను ఒకప్పుడు ప్రేమించాను.

ఫ్యాషన్

వేషధారణలు నిన్న తమకు నచ్చనిది రేపటికి తమకు యిష్టంకానిది. అకస్మాత్తుగా నచ్చేదే "ఫ్యాషన్"

—ఎం. హెచ్.

కాని యిప్పుడు–''

"నేను ఆమెను ఒకప్పుడు ద్వేషించాను. కాని యిప్పుడు–''

"సంధ్యా ఏమిటి నీ ధోరణీ–''

"అవును నా ధోరణే నాకు అర్థం కావడం లేదు. నేనేం చేశానో, చేస్తున్నానో నాకింతవరకు బోధపడటంలేదు! ప్రేమపరిధి ఎంత అంటే మీ జవాబు ఏమిటి?''

"మన ముగ్గురి జీవితాలు–''

"కాదు మీదే!–'' ఆమె అడిగింది బలంగా గుండెను రుద్దుకుంది. సోఫాలో కూర్చుని గాఢంగా నిట్టూర్చి అంది.

"క్షమించండి." ఆమె ఏవో చెప్పాలని ప్రయత్నించింది. కాని చెప్పలేకపోయింది ఆమె పెదవులు కదులుతున్నాయి.

"సంధ్య'' అంటూ ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. మంచుముద్దలా ఆమె శరీరం అతనికి తగిలింది.

"మిష్టర్ సత్యమూర్తి ఇప్పుడు ఆమె కులాసాగా, ఆనందంగా వున్నట్లు కనిపిస్తోంది కాని, ఆమెగుండె చాలా బలహీనంగావుంది. జాగ్రత్త 'అవి హెచ్చరించిన డాక్టర్ మాటలు సత్యమూర్తికి వినబడుతున్నాయి.

"సంధ్యా– సంధ్యా'' అంటూ రోదించసాగాడు. ఆమె పెదవులు అస్పష్టంగా గొణుకుతున్నట్లు అతనికి వినబడంది. ఆత్మవిశ్వాసం లేని బలహీనులు, పిరికివాళ్ళు జీవితాల ప్రేమ పరిధి పరిమితం ఆ పరిధిలోనే వారుంటూరు, ఆగీత దాటలేరు: అందుకనే వారి జీవితాలు అందనితీరాలు: వారిని ఆశ్రయించుకున్న వారి "రోదన" అరణ్యరోదనే అవుతుంది! ★

